DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, డిసెంబర్ 16, 2025

మేడారం దేవాలయ

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి


- అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- మంత్రి దనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- మేడారం సమ్మక్క, సారక్కలను దర్శించుకున్న మంత్రి



మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి దనసరి సీతక్క అన్నారు. మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రి సందర్శించారు. శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్దరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను,రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను,రాష్ట్ర మంత్రి సీతక్క గారు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

తాడ్వాయి (డిడి 9 వార్త)

3 లో




# అందరి చూపు వెంకటాపురం వైపే..

కాంగ్రెస్, బీఆర్ఎస్ హోరా హోరీ ప్రచారం





- కాంగ్రెస్ నుండి సీతక్క, తెల్లం, బాలసాని
- బీఆర్ఎస్ నుండి కాకులమర్రి, మరియు నాగజ్యోతి
- గెలుపు లక్ష్యంగా ఇరుపార్టీల బల ప్రదర్శన
- మేమేమి తగ్గమన్నట్టుగా స్వతంత్ర అభ్యర్థులు
- తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం సమాప్తం
- విజయంపై ఎవరి ధీమా వారిదే
- వెంకటాపురంలో సర్వత్రా ఉత్కంఠ

2 లో

వెంకటాపురం మండలం ప్రస్తుతం రాజకీయ హీట్‌కు కేంద్రబిందువుగా మారింది. మేజర్ పంచాయతీగా గుర్తింపు పొందిన వెంకటాపురంలో కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య హోరాహోరీ ప్రచారం నువ్వా నేనా అన్నట్టుగా సాగుతోంది. గెలుపే లక్ష్యంగా ఇరుపార్టీలు బల ప్రదర్శనకు దిగడంతో పాటు కమ్యూనిస్టులు, స్వతంత్ర అభ్యర్థులు కూడా మేమేమీ తగ్గమన్నట్లుగా రంగంలోకి దిగారు. ప్రచారానికి ఆదివారమే చివరి రోజు కావడంతో ప్రధాన పార్టీలు పోటీ పడి మరీ ప్రచారంలో దూసుకుపోయాయి. మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్సీలు పాల్గొనడంతో వెంకటాపురం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

వెంకటాపురం, (డిడి9 వార్త)

# ముక్కోటి ఏకాదశి పనులు వేగవంతం చేయాలి

- సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచన
- భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి.
- సమీక్ష సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం.
- కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశం
- డిసెంబర్ 29, 30 తేదీల్లో తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం

9 లో



భద్రాచలం డిసెంబర్ 15 ( డిడి9 వార్త ) ముక్కోటి ఏకాదశి నీ పురస్కరించుకొని ఈనెల 29, 30 తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామీ వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులందరి సహకారముతో అప్పగించిన విధులను సకాలంలో పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ తో కలసి నిర్వహించారు.



4 లో

# ప్రజలు ప్రలోభవాలకు లొంగకుండా ఓటేయాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి
- ప్రతి అధికారి బాధ్యతగా విధులు నిర్వర్తించాలి
- పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం సామాగ్రిని పరిశీలించుకోవాలి
- బ్యాలెట్ పేపర్లు, సీలింగ్, డిపాజిట్ ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర్




## కాంగ్రెస్, బీఆర్ఎస్ హోరా హోరీ ప్రచారం

# అందరి చూపు వెంకటాపురం వైపే..

- కాంగ్రెస్ నుండి సీతక్క, తెల్లం, బాలసాని
- బీఆర్ఎస్ నుండి కాకులమర్రి, మరియు నాగజ్యోతి
- గెలుపు లక్ష్యంగా ఇరుపార్టీల బల ప్రదర్శన
- మేమేమి తగ్గమన్నట్టుగా స్వతంత్ర అభ్యర్థులు
- తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం సమాప్తం
- విజయంపై ఎవరి ధీమా వారిదే
- వెంకటాపురంలో సర్వత్రా ఉత్కంఠ







**వెంకటాపురం,డిసెంబర్ 15 (డిడి9 వార్త)** తెలంగాణ రాష్ట్రంలో మూడు విడతలుగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల సమరం తుది అంకానికి చేరుకుంది. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పోలింగ్ జరగ్గా, డిసెంబర్ 17న జరగనున్న తుది విడత ఎన్నికల ప్రచారం సోమవారం డిసెంబర్ 15 సాయంత్రంతో ముగిసింది. చివరి రోజు కావడంతో వెంకటాపురం గ్రామంలో ప్రచారం హోరాహోరీగా సాగింది కాంగ్రెస్ తరఫున స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు, ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడకుల అశోక్, మండల నాయకులు చిడెం మోహన్ రావు, సయ్యద్ హుస్సేన్ తదితరులు గ్రామగ్రామాన తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమని, ప్రజా సంక్షేమ పథకాలు వేగం పుంజుకుంటాయని ఓటర్లను కోరారు. అదే సమ యంలో బిఆర్ఎస్ నుంచి ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణబాబు, ములుగు మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, మండల నాయకులు గుడవర్తి నర్సింహమూర్తి, గంపా రాంబాబు తదితరులు రంగంలోకి దిగారు. అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ ను గెలిపించాల్సిందేనని, తమ హయాంలో చేపట్టిన పనులే ఇందుకు నిదర్శనమని ప్రజలకు వివరించారు. ప్రచారం ముగియడంతో ఇరు పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నారు. పోలింగ్‌కు ముందు ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి రహస్య సమావేశాలు, అంతర్గత చర్చలు ముమ్మరం చేశారు. మొత్తం మీద, వెంకటాపురం ప్రజలు తమ గ్రామాభివృద్ధి పగ్గాలు ఎవరికి అప్పగిస్తారో, సర్పంచ్ పీఠాన్ని ఎవరికి కట్టబెడతారో అనేది డిసెంబర్ 17న వెలువడే ఫలితాల ద్వారా తేలిపోనుంది. పోలింగ్ రోజు వరకు ఉత్కంఠ కొనసాగనుంది. దీంతో మైకులు ఒక్కసారిగా మూగబోయాయి.





### ముగిసిన ప్రచార ఘట్టం

తుది విడత పోలింగ్ దృష్ట్యా, సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి ఎల్లుండి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరగనుంది.

### చివరి రోజు ప్రచారంలో అగ్ర నాయకులు

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. రాష్ట్ర మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ స్వయంగా ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని ఓటర్లను అభ్యర్థించారు. అదే విధంగా, బీఆర్ఎస్ పార్టీ కూడా సర్పంచ్, వార్డు అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా శ్రమించింది. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకలమర్రి లక్ష్మణ్ బాబు ములుగు జిల్లా ఇన్‌చార్జి బడే నాగజ్యోతి వెంకటాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి, తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రధాన పార్టీల నాయకులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం చివరి రోజు తమ ప్రచారాన్ని హోరెత్తించారు.

### గెలుపు కోసం వ్యూహాలు

ప్రచారం ముగియడంతో ఇరు పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల వ్యూహాలకు పదును పెడుతున్నారు. పోలింగ్‌కు ముందు ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి రహస్య సమావేశాలు, అంతర్గత చర్చలు ముమ్మరం చేశారు. మొత్తం మీద, వెంకటాపురం ప్రజలు తమ గ్రామాభివృద్ధి పగ్గాలు ఎవరికి అప్పగిస్తారో, సర్పంచ్ పీఠాన్ని ఎవరికి కట్టబెడతారో అనేది డిసెంబర్ 17న వెలువడే ఫలితాల ద్వారా తేలిపోనుంది. పోలింగ్ రోజు వరకు ఉత్కంఠ కొనసాగనుంది.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యధిక మెజార్టీతో

# గెలుపొందిన సర్పంచి అభ్యర్థి మేడారం వీరు పాల్

- **2690 ఓట్ల అత్యధిక మెజార్టీతో ప్రభంజనం సృష్టించిన -మేడారం సర్పంచ్ అభ్యర్థి మేడారం వీర్ పాల్ (బ్రహ్మీ )**

**( డి డి 09 వార్త):**
**పెద్దపల్లి జిల్లా**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామంలో మేడారం సర్పంచ్ అభ్యర్థిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యధిక మెజార్టీ రికార్డు సృష్టించి మేడారం గ్రామం సర్పంచి అభ్యర్థి మేడారం గెలుపొందడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మేడారం వీరు పాలు మాట్లాడుతూ ఇది నా గెలుపు కాదని, ఇది నా గ్రామ ప్రజల గెలిపినని నాపై నమ్మకంతో నన్ను ఆదరించి అభిమానించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సర్పంచ్ అభ్యర్థి గా నాడు నేడు నాడు ఎ సర్పంచ్ అభ్యర్థి సాధించని మెజార్టీ నాకిచ్చి అత్యధిక మెజార్టీ2690వేల మెజారిటీ తో నాన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటానని తెలుపుతూ, సర్పంచ్ గా గెలువకముందు మీ దళిత వాడలోని సమస్యలను నెరవేరుస్తాననిమీ దళిత వాడలోని సమస్యలను తెలుసుకుని మీ సమస్యను పరిష్కారం చేస్తాను మాట ఇవ్వడం జరిగింది. అనంతరం నా కుటుంబం కాదు ముఖ్యం నన్ను గెలిపించినటువంటి నా ప్రజలే నా కుటుంబం అంటూ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందడంతో కాలినడకతో దళిత వాడలో ప్రవేశించి ప్రతి గడగడప తిరుగుతూ ప్రజల ఆశీర్వాదాలు పొందడం జరిగింది. దీనికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి శాలువలు, భోగ్యాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే గెలిచిన మరుసటి రోజు మంత్రి అరుణ్ లక్ష్మణ్ కుమార్ రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ క్యాంప్ ఆఫీసులో కలిసి వారి ఆశీర్వాదం తీసుకొని మా గ్రామ అభివృద్ధి కోసం మీరు తప్పకుండా నిధులు కేటాయించి మా గ్రామాన్ని పెద్దపల్లి జిల్లాలోనే కాకుండా తెలంగాణలోనే మేడారం సమ్మక్క సారలమ్మ గ్రామం అంటే ప్రతి నోట వినపడే విధంగా చేయాలని వారిని మేడారం గ్రామ సర్పంచి అభ్యర్థి మేడారం వీర్ పాల్ ( బ్రాహ్మి ) వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మేడారం దేవాలయం అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- **మేడారం సమ్మక్క ,సారక్కలను దర్శించుకున్న రాష్ట్ర మంత్రి వర్యులు రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.**

**తాడ్వాయి ( డిసెంబర్ 15 డిడి 9 వార్త) :-**

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క.

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, నిర్ణీత గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.

శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను ,రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను, రాష్ట్ర మంత్రి సీతక్క గారు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, ఆదేశించారు మంత్రి సీతక్క గారి వెంట భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు,పూజారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.











# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఉప వైద్యాధికారి

**బోనకల్,డిసెంబర్15,(డీడీ9 వార్త):**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సోమవారం ఖమ్మం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ రావు ఆకస్మికంగా సందర్శించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న కాన్పుల వివరాలను స్టాఫ్ ను అడిగి తెలుసుకున్నారు ,అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ సంబంధించి రికార్డులను రిజిస్టర్లను పరిశీలించారు, వ్యాక్సిన్ నిల్వ ఉంచే గదిని,టెంపరేచర్ మెయింటైన్ చేసే రికార్డును వెరిఫై చేశారు. హాస్పిటలో చికిత్స తీసుకుంటున్న రోగులతో మాట్లాడి వారికి అసంక్రమిత వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు,ప్రతిరోజు బయోమెట్రిక్ అటెండెన్స్ ను తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ వేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యురాలు స్రవంతి,మెడికల్ ఆఫీసర్,నర్సింగ్ ఉద్యోగులు ఉదయశ్రీ మ్,అనూష,రమాదేవి,సీనియర్ అసిస్టెంట్ అహ్మదీ బేగం పాల్గొన్నారు.


# పాఠశాలకు పర్మిషన్ ఒక దగ్గర?..పాఠశాల నడిపించడం మరొకచోట...

- **విచారణ జరిపి సీజ్ చేయాలి***
- **ఎస్ఎఫ్ఐ ములుగు మండల కార్యదర్శి దీకొండ భరత్**

**డి డి 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న విశ్వ జ్యోతి ప్రైవేట్ పాఠశాలలో విచారణ జరిపి ఆ యొక్క పాఠశాలలో సీజ్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు మండల కార్యదర్శి దీకొండ భరత్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... మండల కేంద్రంలో ఉన్న విశ్వ జ్యోతి ప్రవేట్ పాఠశాలలో పర్మిషన్ ఒక దగ్గర పాఠశాలను నడిపించేది మరియొక దగ్గర మండల కేంద్రంలోని 500 మీటర్ల దూరంలో విద్యాశాఖ కార్యాలయం ఉంటది. ఆ యొక్క పాఠశాలలో విచారణ జరిపి అదే విధంగా ఆ పాఠశాలలో పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు, బాత్రూంలు విద్యార్థులకు సరిపడా లేక తీవ్రమైన ఇబ్బందులు పడే పరిస్థితి కనపడుతుంది అదేవిధంగా ఆ యొక్క పాఠశాలలో ఉపాధ్యాయులు కనీసం బిఈడి మరియు టెట్ అర్హత సాధించిన ఉపాధ్యాయులు ఉన్నారు. లేరో అని పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆ యొక్క పాఠశాలలో సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో భవిష్యత్తులో విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు





## హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ 4వార్డు మెంబర్ చాంద్ పాషా

**బోనకల్,డిసెంబర్ 15,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలోని 4వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన అభ్యర్థి షేక్ చాంద్ పాషా సోమవారం పీసీసీ రాష్ట్ర నాయకులు పైడిపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ బీఆర్ఎస్-సీపీఎం పార్టీలు కలిసి ముస్లింలను మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపసర్పంచ్ పదవిని ముస్లిం వర్గానికి ఇస్తామన్న ఒప్పందాన్ని గెలుపు తర్వాత మార్చారని ,అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ పార్టీలకు ముస్లింలు తగిన గుణపాఠం చెబుతామని పేర్కొన్నారు.గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సీ ఎం ఆర్ 8.50 కోట్ల బియ్యం దోపిడీపై కలెక్టర్ కు ఫిర్యాదు

- **మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీను**

**మంథని డిసెంబర్ 15 (డిడి 9 వార్త);**

పేద ప్రజల కొరకు ఉచిత రేషన్ బియ్యం అందించడం కొరకు ప్రభుత్వం ఐకెపి ప్రాథమిక సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన వడ్లను మిల్లింగ్ చేసి ఎఫ్ సి ఐ కి బియ్యం అందించాల్సిన రైస్ మిల్లర్ యజమాని సిఎంఆర్ ఎగవేత పై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు మంథని డివిజన్ దళిత సంఘం నాయకుడు ఊట్ల శ్రీను ఫిర్యాదు చేసినట్లు తెలిపారు సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను కలసి ఎఫ్ సి ఐ కి అప్పగించాల్సిన సిఎంఆర్ బియ్యం శ్రీ వెంకట సాయి ఇండస్ట్రీస్ చేసిన దోపిడి గురించి కలెక్టర్ కి వివరించారు ఈ సందర్భంగా ఊట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంథని మండలంలోని కూచ్రాజుపల్లి గ్రామ శివారులోని శ్రీ వెంకటా సాయి ఇండస్ట్రీస్ రైస్ మిల్లుల యజమానులైన చెల్కల అశోక్ కుమార్, బోడ సంపత్ రెడ్డి, చెల్కల స్వర్ణలత, బోడ సరోజనలు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ 8 కోట్ల 50 లక్షల పైచిలుకు ఉద్దేశపూర్వకంగా మోసం చేసినట్టు తెలిపారు పేద ప్రజలకు చెందిన బియ్యాన్ని అడ్డగోలుగా దోచుకున్న వారిపై ఇంకా ఎలాంటి చర్య తీసుకోలేదని అన్నారు పేద ప్రజల సొమ్మును ఎంత రికవరీ చేశారో పూర్తిస్థాయి విచారణ చేపట్టాలన్నారు పేదోడు తప్పు చేస్తే జైల్లో వేస్తారు కానీ ధనవంతుడు దోచుకుంటే మాత్రం అరెస్టు చేయరా అని అన్నారు కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఎంక్వైరీ చేస్తానని తెలిపినట్టు ఊట్ల శ్రీనివాస్ తెలిపారు



# ఓడిన గెలిచిన ప్రజల మధ్యలో ఉండాలి

### – మంత్రి శ్రీధర్ బాబు



**మంథని,డిసెంబర్15 (డిడి 9 వార్త);**

ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఎన్నికలలో గెలిచినా ఓడిన ప్రజల మధ్యలో ఉండి సేవలు అందించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం రోజున మండలంలోని పోతారం గ్రామ కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బండ సమ్మయ్య ఓటమి చెందగా కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని గెలుపు ఓటములు సహజమని ప్రజల మధ్యలో ఉంటూ సేవలందించాలని సూచించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండ సమ్మయ్య,కాంగ్రెస్ నాయకులు చెల్కల జితేందర్,శ్రావణ్,రమేష్, అనిల్ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో ఉన్న మిత్రుడికి చేయూత.. స్నేహబంధాన్ని చాటుకున్న క్లాస్‌మేట్స్

**Dd9 వార్త మహబూబాబాద్ జిల్లా డిసెంబర్ 15:**

కేసముద్రం మండలం కేసముద్రం గ్రామా ఉన్నత పాఠశాలకు చెందిన 200304 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గొప్ప మనసు చాటుకున్నారు. కష్టాల్లో ఉన్న తమ స్నేహితుడికి అండగా నిలిచారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని తెలుసుకొని అందరూ కలిసి విరాళాలు వసూలు చేశారు. అలా వసూలు చేసిన డబ్బును స్నేహితుడికి అందజేసి స్నేహం విలువను చాటి చెప్పారు. సంతోషంలోనే కాదు.. కష్టాల్లోనూ తోడు ఉండేది స్నేహం మాత్రమే అని నిరూపించారు



మహబూబాపట్నం చెందిన మందుల రవీందర్ గత కొన్ని నెలలుగా (బ్రెయిన్ స్ట్రోక్ )అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. అనారోగ్యంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రవీందర్ గురించి తెలుసుకున్న తోటి క్లాస్‌మేట్స్ కష్టాల్లో తమ మిత్రుడికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. తోచినంత సాయం చేద్దామని డిసైడ్ అయి విరాళాలు సేకరించారు. మొత్తం 36 మంది స్నేహితులు కలిసి రూ. 22 వేలు జమ చేశారు. ఆదివారం (డిసెంబర్ 14)న రవీందర్ ఇంటికి వెళ్లి, శతకోటి నగేష్ .కొణతం సుభాష్.పాశికంటి నరేష్ పెద్దబోయినా ఉపేందర్ .మిత్రుల తరుపున జమ చేసిన డబ్బును రవీందర్ కు అందజేశారు.

ప్రభుత్వం కూడా ఆ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని.. రవీందర్ కి అవసరమైన వైద్యసాయం, ఆసరా అందించాలని కోరుతున్నారు.

కష్టాల్లో అండగా నిలిచిన స్నేహితులకు రవీందర్ కృతజ్ఞతలు తెలిపాడు





# ప్రజలు ప్రలోభవాలకు లొంగకుండా.. ఓటెయ్యాలి..

- **నిర్లక్ష్య వహిస్తే కఠిన చర్యలు.**
- **జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర.**

**డిసెంబర్ 15 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం ,వాజేడు మండలాల్లో నిర్వహించనున్న మూడవ దశ గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయా మండలాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు జరగాలని సూచించారు. ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని, ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం సామాగ్రిని పరిశీలించుకోవాలని, బ్యాలెట్ పేపర్లు, సీలింగ్, డిపాజిట్ ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సిగ్నల్ లేనిచోట్ల వీడియోగ్రఫీతో మైక్రో అబ్జర్వర్ల పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. 17వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటలకు కచ్చితంగా కౌంటింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీల్ చైర్ కల్పించాలని అధికారులకు సూచించారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే పరిశీలకుల అనుమతితో ఫలితాలు ప్రకటించాలని తెలిపారు. ప్రలోభవాలకు లోన్ కాకుండా గ్రామాభివృద్ధి కోసం ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశాల్లో అదనపు కలెక్టర్ సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, జోనల్ ఆఫీసర్లు, ఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచురణార్థం



- విలేకరులు కార్మికులే – బానిసలు కాదు
- జర్నలిజం ముసుగులో శ్రమ దోపిడీ సరికాదు :
- డా, మార్షల్ దుర్గం నగేష్

**పెద్దపల్లి , డిసెంబర్ 15 (డిడి 9 వార్త);**
మీడియా రంగం జర్నలిజం ముసుగులో విలేకరులపై బహిరంగ శ్రమ దోపిడీకి వేదికగా మారిందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా ఖండించారు. విలేకరుల చెమటతో యజమాన్యాలు లగ్జరీ సామ్రాజ్యాలు నిర్మించుకుంటున్నాయని, అదే సమయంలో విలేకరులు కనీస గౌరవం, భద్రత లేకుండా జీవించాల్సి వస్తోందని ఆయన మండిపడ్డారు.

జర్నలిస్ట్ సూర్యప్రసాద్ రాజేష్ కుమార్ చేసిన "ఇది జర్నలిజం కాదు... బహిరంగ దోపిడీ" అన్న వ్యాఖ్యలు నేటి మీడియా వాస్తవానికి అద్దం పడుతున్నాయని అన్నారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు పనిచేసే విలేకరులకు నియామక పత్రాలు, పీఎఫ్, ఈఎస్ఐ, బీమా వంటి మౌలిక హక్కులు కూడా లేవని పేర్కొన్నారు. వేజ్ బోర్డు సిఫార్సులు, కార్మిక చట్టాలను అమలు చేయకుండా యజమాన్యాలు తప్పించుకుంటున్నాయని ఆరోపించారు. ఇది కేవలం జర్నలిస్టుల సమస్య కాదు, ప్రజాస్వామ్యానికి ముప్పు అని హెచ్చరించారు. ప్రతి విలేకరిని కార్మికుడిగా గుర్తించి, నియామక పత్రాలు ఇవ్వాలని, కార్మిక చట్టాలను కఠినంగా అమలు చేయాలని, వృద్ధ జర్నలిస్టులకు పింఛన్, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే విలేకరుల హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు సమతా సైనిక దళ్ ముందుంటుందని స్పష్టం చేశారు.

# పొట్టి శ్రీరాములు వర్ధంతి..

- ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్ల పంపిణీ

**మంథని డిసెంబర్ 15 (డిడి 9 వార్త);**
అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆర్యవైశ్య యువజన సంఘం పెద్దపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించినట్టు యువజన సంఘం అధ్యక్షులు కాసనగొట్టు వినయ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేపట్టి అమరజీవిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. దీక్ష చేస్తూనే తెలుగు వారి కోసం అమరుడైన పొట్టి శ్రీరాములు గొప్ప మహనీయులు అని కొనియాడారు. ఆయన మరణంతోనే 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమురవేల్లి జయరామ్, గౌరిశెట్టి సాయి శివ, తొడుపునూరి రాజేష్, తొడుపునూరి శ్రీనివాస్, నార్ల రాజు, అల్లెంకి అరవింద్,



సంకీస సంతోష్, గుండ సాయి వర్మ, ముస్త్యాల భాస్కర్, ఆకాష్‌రామ్, గౌరిశెట్టి సంతోష్ పాల్గొన్నారు.

# ఓసిఎం1 సిహెచ్పీలో రక్షణ పక్షోత్సవాలు

- అలరించిన లఘునాటిక
- సింగరేణి కళాకారుడు రాధాకృష్ణకు సన్మానం

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 15 (డిడి 9 వార్త);**
సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా ఈ అండ్ ఎం అడిషనల్ జీఎం జి.కృష్ణమూర్తి నేతృత్వంలోని రక్షణ కమిటీ బృందం సోమవారం ఆర్జీ3 ఏరియా ఓసిఎం1 సిహెచ్పీ ని సందర్శించింది. ఈ సందర్భంగా గనిపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఓసిఎం1 ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఓసిఎం1 సిహెచ్పి అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ, గణనీయమైన స్థాయిలో డిస్పాచ్ చేస్తూ రికార్డ్స్ సృష్టించిందన్నారు. రక్షణ కమిటీ బృంద కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ సిహెచ్పి కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా అన్ని విభాగాలలో



ఉత్తమ నైపుణ్యం కనపరుస్తున్నారని, ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ రక్షణతో పని చేయాలని సూచించారు. అనంతరం గని కార్మికులు రాధాకృష్ణ, రమేష్, రాజు, జగదీశ్, చంద్రపాల్ బృందం ప్రదర్శించిన లఘు నాటిక 'మన రక్షణమన బాధ్యత' ఆహూతులను ఆకట్టుకోగా, మహిళా కార్మికురాళ్ళు సిపిఆర్ చేయవలసిన విధానాన్ని ప్రదర్శించారు. కాగా ఈ సిహెచ్పి లో విధులు నిర్వహిస్తూ త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న సింగరేణి కళాకారుడు కొండ్ర రాధాకృష్ణను కళాకారులు, అధికారుల పక్షాన ఘనంగా సన్మానించారు. ఇంకా సిహెచ్పి ఉన్నతాధికారి కాశీ విశ్వేశ్వర్ రావు, అధికారులు ఉదయ్ భాస్కర్, గని మేనేజర్ పాపయ్య, రక్షణాధికారి అజయ్ కుమార్, శ్రీనివాస్ తోపాటు అధికారులు, కార్మిక సంఘాల నాయకులు మురళీ కృష్ణ, డి.తిరుపతిరావు, జి.తిరుపతి, గంధం శ్రీనివాస్, కిషన్ నాయక్, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

- గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.
- వెంగ్లాపూర్ గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తాను.
- నన్ను నమ్మి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు.
- గడ్డం నాగ భూషణం వెంగ్లాపూర్ గ్రామ సర్పంచ్..



**తాడ్వాయి ( డిసెంబర్ 15 డిడి 9 వార్త ) :-**
గ్రామ పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని గ్రామ సర్పంచ్ గా గెలిపించిన వెంగ్లాపూర్ గ్రామ ప్రజల కు , గోనపల్లి ప్రజలకు , మా శ్రేయోభిలాషులకు , నా మిత్రులందరికీ , కాంగ్రెస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు .......

నా హృదయ పూర్వక కృతజ్ఞతలు , ధన్యవాదములు తెలిపిన

గడ్డం నాగ భూషణం వెంగ్లాపూర్ గ్రామ సర్పంచ్.

## బస్సులు ఆపాలని వినతి

**మంథని, డిసెంబర్ 15 (డిడి 9 వార్త)**



మంథని పట్టణంలోని గోదావరిఖని వెళ్లే దారిలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్టాప్ వద్ద ప్రయాణికుల సౌకర్యం బస్సులు ఆపాలని మంథని పట్టణానికి చెందిన పిల్లి సత్తయ్య ఆర్డీవోకు, ఆర్టీసీ డిపో మేనేజర్ కు, జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తన కొడుకు పెల్లి సాయికిరణ్ అకాల మరణం చెందగా ఆయన జ్ఞాపకార్థం సుమారు పది లక్షలతో బస్ షెల్టర్ నిర్మించడం జరిగిందని బస్సులు ఇక్కడ ఆపకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సింగరేణి ప్రభావిత గ్రామాల సర్పంచ్‌లకు ఆర్ జి3 జి ఎం సమావేశం&సన్మానం....

**మంథని, డిసెంబర్ 15 (డిడి 9 వార్త);**
రామగిరి మండలంలోని లద్నాపూర్, పన్నూరు, నాగేపల్లి, రత్నపూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ లకు ఆర్ జి3 జి ఎం సుధాకర్ రావు సమావేశం ఏర్పాటు చేసి సన్మానం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా లద్నాపూర్ గ్రామ నూతన సర్పంచ్ వనం రామచంద్రరావు మాట్లాడుతూ, ఓసీపీ-2 నుంచి నీరు విడుదల కావడం వల్ల ఎల్లమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లోని ఈత చెట్ల పొలాలు, ఇళ్లలోకి నీరు చేరి నష్టానికి గురవుతున్న విషయాన్ని జీఎం గారి దృష్టికి తీసుకువచ్చి, ఆ నీటిని వెంటనే తొలగించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. అదేవిధంగా లద్నాపూర్ గ్రామ అభివృద్ధి విషయమై, గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా సింగరేణి సంస్థ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగేపల్లి సర్పంచ్ కొండవెన దివ్య, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, పన్నూరు చిందం మహేష లు పాల్గొన్నారు.





## మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**బోనకల్,డిసెంబర్ 15,(డీడీ9 వార్త):**

సిపిఎం బి ఆర్ఎస్ గుండాల దాడిలో గాయపడి ఖమ్మంలో శస్త్ర చికిత్స చేయించుకున్న అనంతరం మధిర లో తన ఇంటి వద్ద కలిసి పరామర్శించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, కృష్ణాపురం మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,20వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బల్లెద్దు రాజేంద్ర మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సాలిక సురేష్ ఖమ్మం పాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు బంక రాజు బంక నాగభూషణం తదితరులు ఉన్నారు.

## భూపాల్ నగర్ లో గెలిచిన భద్రయ్య

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



భూపాల్ నగర్ గ్రామం మూడో వార్డు మెంబర్గా పోటీలో నిలిచిన బి.ఆర్.ఎస్ అభ్యర్థి గడ్డం భద్రయ్య ఘన విజయం సాధించారు. తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండే సమస్యల పరిష్కారంలో ముందు ఉంటానని భద్రయ్య తెలిపారు.

## మంత్రి సీతక్క చొరవతో మల్లూరు వాగు ప్రాజెక్ట్‌లో కీలక మరమ్మత్తులు ప్రారంభం

**మంగపేట, డిసెంబర్15డీడీ 9 వార్త**

మంత్రి వర్యులు సీతక్క చొరవతో మల్లూరు వాగు ప్రాజెక్ట్ నరసింహ సాగర్ కుడి కాలువ తూము షట్టర్ లింకేజీ తెగిపోవడంతో, షట్టర్‌ను పునరుద్ధరించేందుకు అత్యవసర చర్యలు చేపట్టారు. షట్టర్‌ను తెరవడానికి 28 అడుగుల లోతులో వెల్డింగ్ పనులు నిర్వహించేందుకు విశాఖపట్నం నుంచి నేవీ ఆక్సిజన్ బృందాన్ని రప్పించి పనులను ప్రారంభించారు.

ఈ నీరు మండలంలోని సుమారు 70 శాతం ఆయకట్టుకు పంటల సాగుకు ఎంతో కీలకంగా ఉపయోగపడుతోంది. రైతులు సమస్యను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించిన మంత్రి తక్షణమే అధికారులను ఆదేశించి, నేవీ బృందంతో పనులు ప్రారంభింపజేశారు.

నేవీ బృందం ఈ పనులను విజయవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇస్తూ నిబద్ధతతో పని చేస్తోంది. ఈ కీలక సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన మంత్రి సీతక్క కి మండలంలోని రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపారు.



## చలికి వణికిపోతున్న కొండరెడ్లకు 150 రగ్గులు అందజేత

- **మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన కొండా లక్ష్మీకాంత్ రెడ్డి**
- **చలికి వణుకుతున్న గిరిజనులకు కొండంత అండ**
- **ముర్లా రమేష్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ**

**భద్రాచలం, డిసెంబర్ 15 (డిడి9 వార్త)**

మానవతా దృక్పథం, సామాజిక స్పృహ కలిగిన ఓ దాత చలికాలంలో గిరిజనులకు కొండంత అండగా నిలిచారు.

కూనవరం మండలం ఏజెన్సీ ప్రాంతంలోని అత్యంత వెనుకబడిన గబ్బిలాలగొంది, కారుమనుకొండ, కోపిరిమెట్ట గ్రామాలకు చెందిన కొండరెడ్లకు హైదరాబాద్ వాస్తవ్యులు, మానవతావాది కొండా లక్ష్మీకాంత్ రెడ్డి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. కొండరెడ్ల స్థితిగతులను సామాజిక మాధ్యమాల ద్వారా గమనించిన ఆయన, వారి కష్టాలకు చలించిపోయి చలి తీవ్రతను తట్టుకునేందుకు 150 రగ్గులను అందించేందుకు ముందుకు వచ్చారు.

ఆయన సహకారంతో అందించిన ఈ రగ్గులను ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి చేతుల మీదుగా కొండరెడ్లకు పంపిణీ చేయడం జరిగింది. చలికి వణుకుతున్న నిరుపేద కొండరెడ్ల కుటుంబాలకు ఈ రగ్గులు గొప్ప ఊరటనిచ్చాయి.

ఈ సేవా కార్యక్రమంలో సూట్రు రామరావు రెడ్డి, ముర్ల కనకారెడ్డి, వల్ల రామకృష్ణ రెడ్డి, సూట్రు లక్షణ్ రెడ్డి, సూట్రు వెంకటలక్ష్మి, అందెల రామిరెడ్డి సహా వివిధ గ్రామాల కొండరెడ్లు పాల్గొన్నారు. దాత లక్ష్మీకాంత్ రెడ్డికి కొండరెడ్ల సంఘం తరపున మరియు గ్రామస్తుల తరపున ముర్ల రమేష్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.






## మూడవ విడత ఎన్నికలు విజయవంతనికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- **అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**

**D D9 వార్త మహబూబాబాద్ ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో:**



సోమవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, లతో కలిసి పంచాయతీ ఎన్నికలు 25, మూడవ విడత ఎన్నికల జరిగే (6) దోర్నకల్, కురవి, సిరోలు, మరిపెడ, కొత్తగూడ, గంగారం మండలాల జోనల్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో* మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మొదటి, రెండవ విడతలలో అందరూ సమన్వయంతో కలిసి పని చేసి విజయవంతం చేయడం జరిగిందన్నారు,మూడవ విడత అదేవిధంగా కమిషన్ సూచించిన ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, యంత్రాంగం ప్రోటోకాల్ ప్రకారం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగిందని, అందరూ వారికి సూచించిన ప్రకారం జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు.

ఆరు మండలాలకు (13) మంది జోనల్ అధికారులను నియమించడం జరిగిందని, వారు అత్యంత కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, మండల ప్రత్యేక అధికారులు,రిటర్నింగ్ అధికారులు,రూట్ అధికారులు,ఎంపీడీఓ,ఎన్నికల సిబ్బంది తో సమన్వయంతో పనిచేయాలని,పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ స్టేషన్ల లో అన్ని మౌలిక వసతులు ఉండే విధంగా ముందస్తుగా సరి చూసుకోవాలని, బ్యాలెట్, ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ లలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన వసతి, త్రాగునీరు, టెంట్స్ చైర్స్ సదుపాయాలు కల్పించాలని సూచించారు.అనంతరం జిల్లా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ కుమార్, జోనల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు,ఈ సమావేశంలో (13) మంది జోనల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ సెక్రటరీగా సింగరేణి రేడియోగ్రాఫర్

- **యాదవరెడ్డి నియామకం**

**పెద్దపల్లి బ్యూరో డిసెంబర్ 15 (డిడి 9 వార్త);**

సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రిలో సీనియర్ సిటి స్కాన్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న యస్. యాదవరెడ్డి సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ జాతీయ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ శాఖ జాతీయ అధ్యక్షుడు శంకర్ భగత్ ప్రకటించారు. ఇటీవల ఆ నియామక పత్రాన్ని యాదవరెడ్డికి అందజేశారు. యాదవ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాఖ ముఖ్య సలహాదారుగా, తెలంగాణ రాష్ట్ర శాఖ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలో కొనసాగుతున్నారు. ఇటీవల కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్‌సీఏహెచ్‌పీ (నేషనల్ కమీషన్ ఫర్ అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్) నిర్మాణంలో ఈ సొసైటీ ముఖ్య పాత్ర పోషిస్తోందని వివరించారు. దీని ద్వారా భవిష్యత్‌లో మెడికల్ రేడియో గ్రఫీలో నిర్ధిష్టమైన నియమ, నిబంధనలు ఏర్పాటు చేసి నూతన సాంకేతిక మార్పులతో ప్రాక్టీస్ చేసేందుకు ఉపయోగపడుతుందని శంకర్ భగత్ తెలియజేశారు. యాదవరెడ్డి నియామకంపై గోదావరిఖని ఏరియా ఆస్పత్రి వర్గాలతో పాటు బంధుమిత్రులు, మిత్రులతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.



# కేటీఆర్ కాలనీ రహదారి కోసం జరుగుతున్న పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు

- **సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్.**

**డిడి 9 వార్త ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో:**




కేంద్రంలోని 17 వ వార్డులోని కేటీఆర్ కాలనీకి రోడ్డు కోసం పులి శ్రీనివాస్ అధ్యక్షతన జనరల్ భాడి సమావేశం జరిగింది ఈ సమావేశానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ శివారులో 17 వార్డు పరిధిలో KTR కాలనీలో 150 నిరుపేద కుటుంబాలకు నివాసముంటున్నారని కాలాని నుండి బైటికి రావటానికి రోడ్డు దారి గత లేక గత 10సం..రాలనుండి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కొంతమంది భూ అక్రమదారులు ఆక్రమించిన ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 281/54 మరియు 281/4 సర్వే నంబర్ల నుండి రహదారి సౌకర్యం కల్పించాలని అనేకసార్లు గత ప్రభుత్వ హయాంలో మరియు ఈ ప్రభుత్వనికి కూడా అనేకసార్లు అధికారులకు దరఖాస్తూ పెట్టుకున్న సమస్య పరిష్కరించడంలో అధికారులు విఫలమౌతున్నారని అన్నారు.. KTR కాలనీ ప్రజలు అనేక రోజులనుండి నడవటానికి దారి ఇవ్వాలని చాలా రోజులనుండి పోరాటాలు చేస్తున్నారని ఈ పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు... మహబూబాబాద్ లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఇంకా బడా భూస్వాముల దగ్గరే ఉన్నాయని వాటిని సర్వే చేసి వెలికి తీసి పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లకు కేటాయించాలని డిమాండ్ చేసారు... ప్రభుత్వ భూములలో ఇండ్లు కట్టుకున్న నిరుపేదలకు ప్రభుత్వమే ఇందిరమ్మ ఇండ్లు. రోడ్లు. కరెంటు.విధి దీపాలు. సైడ్ డ్రైనేజి.స్కులు. అంగవాడి కేంద్రాలు మంచినీటి సౌకర్యాలు ఇంకా అనేక మౌలిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పించాలని అన్నారు...రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీ హామీలను వెంటన్నే అమలు చెయ్యాలని గత నెలలో కురిసిన మేంథాన్ తుపాను భారీ వర్షానికి పంట నష్టపోయిన రైతులకు వెంటన్నే నష్టపరిహారం అందేలా సంబందిన అధికారులు చర్యలు తుసుకోవాలని డిమాండ్ చేసారు.. కేటీఆర్ కాలనీలో ప్రజలకు నడవటానికి రోడ్డు వెంటన్నే ఏర్పాటు చేసి ప్రభుత్వం CC రోడ్డు మంజూరి చేసేంతవరకు సిపిఎం పార్టీ కాలనీ ప్రజల తరుపున పోరాడుతుందని వారికీ పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఎల్లయ్య సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు శ్రీను కాలనీ వాసులు పాల్గున్నారు

# ఆపదలో ఉన్నవారికి 'వసుధ ఫౌండేషన్ ' భరోసా

- **వైద్య ఖర్చుల నిమిత్తం బాధితులకు ఆర్థిక సాయం అందజేత**
- **చెక్కులు పంపిణీ చేసిన అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య**

**భద్రాచలం, డిసెంబర్ 15 (వార్త):**



అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు వసుధ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంతెన వెంకట రామరాజు ఆదేశాల మేరకు భద్రాచలంలో సోమవారం బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

బూర్గంపాడు మండలం గౌతమీపురానికి చెందిన హుస్సేన్ బీ, భద్రాచలానికి చెందిన వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం కోసం ఆర్థిక సాయం కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంతెన రామరాజు, తక్షణమే సాయం అందించాలని ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస రాజుకు సూచించారు.

ఈ మేరకు భద్రాచలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, హుస్సేన్ బీకి రూ. 10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే, అనారోగ్యంతో ఉన్న వెంకటేశ్వర్లు వైద్య ఖర్చుల నిమిత్తం ఆయన సతీమణి నాగలక్ష్మికి భద్రాద్రి దేవస్థానం ఈఈ వి. రవీంద్రనాథ్ చేతుల మీదుగా రూ. 5,000 అందజేశారు. ఆపద సమయంలో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న చేయూతను పలువురు అభినందించారు.

# చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధి అవసరం

## – ఐటీడీఏ పీవో బి. రాహుల్



- **పోటీ పరీక్షల పుస్తకాల కొనుగోలుకు రూ. 45 వేల చెక్కు అందజేత**

**భద్రాచలం, డిసెంబర్ 15 (డిడి9వార్త)**

గిరిజన విద్యార్థులు కేవలం విద్యాభ్యాసానికే పరిమితం కాకుండా, జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ రాణించేలా కళాశాల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు ప్రత్యేక చొరవ చూపాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. సోమవారం భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో తన ఛాంబర్‌లో ఖమ్మం గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం గ్రూప్స్ మెయిన్స్ కోచింగ్ పుస్తకాల కొనుగోలు నిమిత్తం రూ. 45 వేల చెక్కును ఆయన అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ.. ఇటీవల తాను ఖమ్మం గురుకుల డిగ్రీ కళాశాలను సందర్శించినప్పుడు, విద్యార్థులు ఐఐటీజేఈఈ , నీట్ , క్లాట్ , హోటల్ మేనేజ్‌మెంట్ వంటి ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రిఫరెన్స్ పుస్తకాలు కావాలని కోరారని గుర్తుచేశారు. విద్యార్థుల ఆసక్తిని గమనించి తక్షణమే నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

**కెరీర్ గైడెన్స్‌పై ప్రత్యేక దృష్టి**

పోటీ పరీక్షల శిక్షణతో పాటు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలని పీవో సూచించారు. పెయింటింగ్ వంటి లలిత కళల్లో నైపుణ్యం సాధించేలా ప్రోత్సహించాలని, క్రమశిక్షణతో కూడిన అధ్యయన పద్ధతులను అలవరచాలని పేర్కొన్నారు. విద్యార్థులకు భవిష్యత్తుపై స్పష్టతనిచ్చేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను ఆహ్వానించి 'కెరీర్ గైడెన్స్' తరగతులు నిర్వహించాలని, తద్వారా వారిలో స్ఫూర్తిని నింపాలని అధ్యాపకులకు సూచించారు. ప్రభుత్వం, ఐటీడీఏ కల్పిస్తున్న విద్యా వనరులను, సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రజిని తదితరులు పాల్గొన్నారు.



# యంగ్ ఇండియా పాఠశాలకు 30 ఎకరాలు కేటాయింపు: రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్..

**పినపాక, డిసెంబర్ 15 (డి డి 9 వార్త)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న యంగ్ ఇండియా పాఠశాల కొరకు 30 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడం జరిగిందని రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ తెలియజేశారు. సోమవారం స్థానిక తాసిల్దార్ గోపాల కృష్ణఆదేశాల మేరకు సర్వేయర్ నరేష్ , యంగ్ ఇండియా ఏఈ లతో కలిసి పినపాక మండలం తోగ్గుడెం గ్రామ పంచాయతీ పరిధిలో గోపాలరావు పేట వద్ద గల స్థలాన్ని పరిశీలించారు. ఇండియా పాఠశాల నిర్మాణం కొరకు 30 ఎకరాల భూమిని సర్వే చేసి అందజేసినట్లుగా వారు తెలియజేశారు. రెవెన్యూ అధికారులు , గ్రామ ఉపసర్పంచ్ అచ్చ నవీన్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, గ్రామస్తులు పాల్గొన్నారు..

# దుర్గం రమణయ్యపై దాడి అవివేకమైన చర్య తీవ్రంగా ఖండిస్తున్న దళిత సంఘాలు

**మంగపేట డిసెంబర్ 15డీడీ 9 వార్త**

మంగపేట మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఏడీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరికి శ్రీనివాస్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తాడువాయి మండలం, ఏటూరునాగారం మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్యపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

ప్రజాస్వామ్య దేశంలో రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని, కానీ భౌతిక దాడులకు పాల్పడడం పిరికిపందల చర్యగా ఆయన అభివర్ణించారు. దుర్గం రమణయ్యపై జరిగిన దాడిని యావత్ తెలంగాణ దళితులపై జరిగిన దాడిగా భావించాల్సిన అవసరం ఉందని అన్నారు.

దాడికి పాల్పడిన వారు ఎవరిగా ఉన్నా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో దళిత సంఘాల తరపున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో కూడా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పరికి శ్రీనివాస్ ఏ డి ఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల నాగేంద్రబాబు మాల మహానాడు మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ జిల్లా నాయకుడు పూసల నర్సింహారావు నేతకానీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాజర్ల రాజు టి ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు

కూకట్ల శ్రీనివాస్ రావుల శేషి పాల్గొన్నారు



## రెండవ విడత సర్పంచ్ ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి చెంపపెట్టు

- **BRS పార్టీ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్***




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టిన, బెదిరింపులకు గురిచేసిన అధికారాన్ని వాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టిన ఈరోజు విచ్చలవిడిగా ధనాన్ని, మధ్యాన్ని పంచిన వాటన్నిటికీ లొంగకుండా అధికార పార్టీకి చెంప చెల్లుమనేలా బిఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజల ఇంటి పార్టీగా గుర్తించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను జిల్లా వ్యాప్తంగా అఖండ మెజారిటీతో గెలిపించినట్లు కోగిల మహేష్ తెలిపారు.

ముందుగానే గెలవమని గ్రహించిన అధికార పార్టీ నాయకులు ఏకగ్రీవాల పేరిట బిఆర్ఎస్ పార్టీ నాయకులు అలోబాలకు భయభ్రాంతులకు గురిచేసి ఏకగ్రీవాలు చేసుకుని గెలిచినట్లు పుంకాలు పలికారని కానీ మొదటి విడత రెండో విడత ఫలితాల్లో ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి ప్రజల వ్యతిరేకత అధికార పార్టీపై ఎంత ఉందో చూపించారని మహేష్ వివరించారు.

రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కేసీఆర్ ముఖ్యమంత్రి అని ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రతిపక్షంగా ఉంటూ ప్రజల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తున్నది బిఆర్ఎస్ అని ఆయన అన్నారు.

## పస్రా పంచాయతీ ఎన్నికలలో నైతిక విజయం మాదే

- **సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్**

**గోవిందరావుపేట, సింబల్ 15 డిడి 9( వార్త )**
పస్రా గ్రామ పంచాయతీ ఎన్నికల చరిత్రలో ఇప్పటివరకు చూడని కొత్త కోణాలు ఈ ఎన్నికలలో చూడాల్సి వచ్చిందని మా ఓటమికి కారణం కూడా అదే అని మేము రెండవ స్థానంలో నిలిచినా నైతిక విజయం మాత్రం మాదేనని సీపీఎం ములుగు జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ అన్నారు. పస్రాలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని పలు అంశాలను ప్రస్తావనకు తీసుకువచ్చారు, ముక్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గతంలో ఏ అధికార పార్టీ మంత్రి చేయని ప్రచారం ఆ ప్రచార శైలీ ప్రస్తుత మంత్రి చేయడం కాస్త ఆశ్చర్యం కలిగించిందని ఆయన అన్నారు. వార్డు స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఓటర్లను మభ్యపెట్టిన




విధానం వారి గందరగోళ అనిశ్చితికి నిదర్శనం అన్నారు. ఓట్లు దక్కించుకోవడానికి చేసే ప్రయత్నాలు, ఆ దారిలో మారుతున్న విధానాలు ప్రజాస్వామ్య పంధాకి విరుద్ధమే అయినా ప్రజలను బెదిరించడం మాత్రం కొంత విస్మయానికి గురిచేసిందని ఇది భవిష్యత్తుకు ప్రమాదకర సంకేతమని అన్నారు. ఓట్ల కోసం ఆశ చూపవచ్చు అలాగే ప్రలోబాలకూ గురిచేయవచ్చు కానీ పరోక్షంగా బెదిరించడం మాత్రం అప్రజాస్వామికమే అని ఆయన తెలిపారు సీపీఎం పార్టీ గెలుపును ముందుగానే అంచనవేసి దానిని అడ్డుకోవడానికి చేసిన ప్రతి ప్రయత్నం కూడా ఓటమి భయంలోనుంచే పుట్టిందని ఆయన అన్నారు. అంతిమంగా ఈ పోటీ పేదలకు, ధనికులకు పోరాటానికి, స్వార్ధానికి మధ్య పోటీ అని అన్నారు. ఓట్ల చోరీ రోజు రోజుకు పెరుగుతున్న క్రమంలో పోలింగ్ బూతులలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం అలాగే గతంలో ఎప్పుడు లేని విధంగా ఓట్ల లెక్కింపు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా మధ్యాహ్నం నాలుగు గంటలకు ప్రారంభించడం పలు సందేహాలకు తావిస్తున్నదని తెలిపారు. అలాగే ఓట్ల లెక్కింపు కోసం అభ్యర్థి లేదా ఏజెంట్ లలో ఒకరినే కౌంటింగ్ హాల్ లోపలికి పంపిస్తామనడం కూడా పలు సందేహాలకు ఊతమిచ్చిందని అన్నారు. అంతేకాక ఈ స్థానిక ఎన్నికలలో ఓటర్లను రాజకీయ కూలీలుగా మార్చడం డబ్బులిచ్చి ప్రచారానికి తిప్పుకోవడం లాంటి ప్రజాస్వామ్యయేతర చర్యలు పోరాటాతత్వం గల యువత ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవడానికి, గ్రామంలో అవినీతిరహిత అభివృద్ధి పాలన అందించడానికి అవరోదాలుగా మారుతాయని అన్నారు. అలాగే సీపీఎం అభ్యర్థి గెలుపు కాంక్షించి ఓటు వేసిన గ్రామ పెద్దలు, మహిళలు, యువకులకు మరియు అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా అయన ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొదిళ్ళ చిట్టిబాబు, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి గ్రామ కార్యదర్శి కడారి నాగారాజు ముమ్మడి ఉపేంద్రచారీ, తీగల సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంతర్గం సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్ పై స్థానికుల దాడి..?

**పాలకుర్తి, (డిడి 9 వార్త ):**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లోని టి టి ఎస్ అంతర్గం గ్రామానికి చెందిన ఆంగోత్ రవినాయక్ ప్రస్తుతం స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ ప్రజల ఆదర అభిమానం ఆశీర్వాదం పొందడానికి గ్రామంలో వెళుతున్న సమయంలో గ్రామంలోని స్థానికులు అతనిపై అతని మిత్రబృందంపై దాడికి దిగడం జరిగిందని, సంఘటన జరిగిన వెంటనే బాధితులు అంతర్గాం ప్రధాన చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నాకు ధర్నాకు దిగడం జరిగిందని, సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీస్ అధికారులు అక్కడికి రావడం జరిగిందని, బాధితులు తెలిపిన సమాచారం మేరకు సంబంధిత పోలీస్ అధికారి మీ సమస్యకు పరిష్కారం చేస్తానని తెలపడం జరిగిందని, బాధితులను పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయమనగా బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధితులను స్టేషన్ కు పిలిపీయకుండా డాడీ కి దిగిన వారి కుటుంబం వద్దకు వెళ్లి విచారణ చేయడం సరైనది కాదని దీనిని మేము ఖండిస్తున్నామని బాధితులు సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్ తెలిపారు. మా సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలని పోలీస్ అధికారులను కోరడం జరిగిందని బాధితుడు స్థానికంగా గెలిచినటువంటి సర్పంచ్ అభ్యర్థి ఆంబోతు రవి నాయక్ అతని మిత్రబృందం తెలిపారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ప్రవీణ్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకోగా ఈ సమస్యను తక్షణమే పరిష్కారం చేస్తానని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## పులకించిన పుష్కరిణి కాళేశ్వరం లో ఆధ్యాత్మిక శోభ

**కాళేశ్వరం డిసెంబర్ 15 ( డిడి 9వార్త ).**
భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన మహా పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వరా పుణ్యక్షేత్రాన్నికి మలుక్ పీఠాదీశ్వర్ శ్రీ జగద్ గురుదావరాచార్య స్వామి, రాజేంద్ర దాస్ జి, మహారాజ్ బృందావన్ యుపి సుమారు 600 మంది సాధువులతో తరలిరావడం జరిగింది మహారాష్ట్ర నాసిక్ జిల్లా త్రయంబకేశ్వర్ గోదావరి నది జన్మస్థలం నుండి ప్రారంభమైన పాదయాత్ర శ్రీ కాళేశ్వర క్షేత్రానికి చేరుకుంది, ముందుగా శ్రీ జగద్ గురుదావరాచార్య స్వామి, రాజేంద్ర దాస్ జి, మహారాజ్ బృందావన్ 600 మంది సాధువులతో



అతి పవిత్రమైన గోదావరి నది త్రివేణి సంగమములో పుణ్య స్థానాలు స్థాన సంకల్పాలు అనంతరం గోదావరి ఇసుకలో సైకత లింగానికి విశిష్ట పూజలు నిర్వహించి అనంతరం ఆలయ అధికారులు స్వామీజీకి ముందస్తు ఏర్పాట్లు నిర్వహించి శ్రీ కాలేశ్వర ఆలయం తూర్పు గోపురం వద్ద దేవస్థాన ఆలయ అధికారులు అర్చకులు స్వామీజీకి పూలమాలవేసి పూర్ణకుంభం తో ఘన స్వాగతాన్ని పలికారు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు శ్రీ శుభానంద దేవి జ్ఞాన సరస్వతిని దర్శించుకున్నారు అనంతరం వారికి మహా ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసినారు. అనంతరం శ్రీ జగద్ గురుదావరాచార్య స్వామి, రాజేంద్ర దాస్ జి, స్వామి జీ కాళేశ్వర క్షేత్రం విశిష్టత శివలింగం యమలింగం విశిష్టత గురించి తెలియజేశారు సరస్వతి పుష్కరాల గురించి భక్తులకు వివరించి. శ్రీ కాళేశ్వర పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నోవడం మహాభాగ్యమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ భక్తులు, కాళేశ్వర గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డీ ఎస్ పి సూర్య నారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ నిర్వహించారు.



## గెలిచిన సర్పంచులు అభివృద్దే లక్ష్యంగా నిష్పక్షపాతంగా పనిచేయాలి

- **మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**

**బోనకల్,డిసెంబర్15,(డీడీ9 వార్త):**
బోనకల్,చింతకాని మండలంలో గెలిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్లను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.గెలిచిన సర్పంచులు అభివృద్ధి ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా నిష్పక్షపాతంగా పనిచేయాలి .ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ ఈ విజయం గ్రామాల లోని ప్రతి ఒక్క నాయకుని కార్యకర్తల కష్టం వలన సాధ్యమైందని, ఓడిపోయిన సర్పంచులు నిరాశకు గురికాకుండా ప్రజలకు సేవలు అందించి మరోసారి వచ్చే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు ఈ సందర్భంగా కష్టపడిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియపరిచినారు.ఈ కార్యక్రమంలో బోనకల్,చింతకాని మండల గెలిచిన సర్పంచ్లు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగిరి మండలం నాగపెల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**మంథని డిసెంబర్ 15 ( డిడి 9 వార్త);**

రామగిరి మండలంలోని నాగపెల్లి గ్రామంలో గిరవెన రాకేష్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మియాపురం బ్రహ్మయ్య మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు జరిపారు.

ఈ పూజా కార్యక్రమానికి రామగిరి, ముత్తారం, మంథని, ఎనిమిదవ కాలనీ, సెంటర్ కాలనీ, రత్నాపూర్, పన్నూరు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకొని ఘనంగా పడిపూజను నిర్వహించారు. పూజలో దొంతుల సాయి కృష్ణ, హరికృష్ణ, బాలకృష్ణలు భక్తిశ్రద్ధలతో పాల్గొని పడి పూజ చేశారు.

పూజ అనంతరం స్వామి వారి మహాప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయగా, గ్రామమంతా భక్తి వాతావరణం నెలకొంది. అయ్యప్ప స్వామి కృపతో అందరికీ సుఖ సంతోషాలు, ఆరోగ్యం, శాంతి సమృద్ధి కలగాలని భక్తులు ప్రార్థించారు. కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, అయ్యప్ప మాలధారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.





# ముక్కోటి ఏకాదశి పనులు వేగవంతం చేయాలి

- **సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచన**
- **భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి.**
- **సమీక్ష సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం.**
- **కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశం**
- **డిసెంబర్ 29, 30 తేదీల్లో తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం**



**భద్రాచలం డిసెంబర్ 15 ( డిడి9 వార్త )**

ముక్కోటి ఏకాదశి నీ పురస్కరించుకొని ఈనెల 29, 30 తేదీలలో జరిగే శ్రీ సీతా రామచంద్ర స్వామీ వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నకు సంబంధించిన ఏర్పాట్లు అధికారులందరి సహకారముతో అప్పగించిన విధులను సకాలంలో పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

సోమవారం నాడు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమావేశంలో వివిధ శాఖల అధికారులకు నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ముక్కోటి మహోత్సవ పర్యవేక్షణ, బందోబస్తు ఏర్పాట్లు రెవెన్యూ, పోలీస్ శాఖ సమన్వయంతో చేయడం జరుగుతుందని, లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించామని అన్నారు.

ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి దృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారులను అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వాణ ఎంపీడీవో తాసిల్దార్ చూసుకోవాలని, దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టే విధంగా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా అయ్యే విధంగా డిఇ డబ్ల్యు ఎస్, పబ్లిక్ హెల్త్ శాఖ వారు చూసుకోవాలని, భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను, ఎవరైనా భక్తులు తప్పిపోతే తెలియజేసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఐ ఎన్ డి పి ఆర్ శాఖ వారికి ఆదేశించారు. ఆర్టీసీ తరఫున వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ తరఫున పర్ణశాల మరియు భద్రాచలంలో మొబైల్ టీమ్లు పర్యవేక్షణతో పాటు అంబులెన్సులు ఏరియా ఆసుపత్రిలో పది బెడ్లు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని డి ఎం హెచ్ ఓ కు ఆదేశించారు. భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు, భద్రాచలం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుచుటకు గాను గత సంవత్సరం ఏర్పాట్లు చేసిన మాదిరిగానే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు అలాగే ఏరు ఫెస్టివల్ కు సంబంధించిన పనులు రేపటినుండి ప్రారంభించాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉన్నందున ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రాచలం యొక్క ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఇప్పటికే గోడపత్రికలను పంపిణీ చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా భక్తులు అధిక సంఖ్యలో రావచ్చని, భద్రాచలాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెంలోని బొజ్జగుప్ప గ్రామాన్ని పర్యాటకులు సందర్శించి గిరిజనుల యొక్క సాంప్రదాయం కట్టడాలు, పర్యాటకులు ఆహ్లాదకరంగా గడపడానికి వివిధ రకాల సాంప్రదాయమైన ఇండ్లు, అదేవిధంగా అదేవిధంగా గోదావరిలో పుట్టి ప్రయాణం చేయడానికి సంబంధిత ఈతగాళ్లకు ఈనెల 22, 23 తేదీలలో ప్రత్యేక శిక్షణ అందించాలని, తెప్పోత్సవ మహోత్సవం తిలకించడానికి వచ్చే భక్తులకు కానీ, ప్రజలకు కానీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా ఏర్పాటు చేయాలని అన్నారు.



# నూతన సర్పంచ్ పైడిపల్లి అనితకిషోర్‌కు ఘన సన్మానం

**బోనకల్,డిసెంబర్ 15,(డీడీ9 వార్త):**

కలకోట గ్రామంలో ఆర్సిఎం చర్చి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పైడిపల్లి అనితకిషోర్ ని ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పెద్దలు ఆమెను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న నూతన సర్పంచ్‌ను చర్చి సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు హర్షాతిరేకాలతో అభినందించారు.అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కలకోట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పైడిపల్లి అనితకిషోర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో విజయవంతంగా ఆల్ పెన్షనర్స్ ఏడవ మహాసభ

- **పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తీర్మానాలు – నూతన డివిజన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**భద్రాచలం, డిసెంబర్ 15 (డిడి9 వార్త)**

భద్రాచలం డివిజన్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఏడవ మహాసభ శ్రీ చిన్న జీయర్ స్వామి మఠంలో ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ మహాసభకు బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సమస్యలపై విస్తృతంగా చర్చించి, ప్రభుత్వాన్ని కోరుతూ పలు కీలక తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఇవ్వాల్సిన ఐదు డీఏలను తక్షణమే మంజూరు చేయాలని, పీఆర్సీని 40 శాతం తో ప్రకటించాలని, నగదు రహిత హెల్త్ కార్డులు అందించాలని, ప్రతి జిల్లాలో వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తీర్మానాలు చేశారు. ఈ సభలో ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్ కార్యదర్శి నివేదికను, ట్రెజరర్ డి.కృష్ణమూర్తి ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టగా, సభ్యులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు.

**భద్రాచలం డివిజన్ నూతన కమిటీ ఎన్నిక**

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కళ్యాణం నాగేశ్వరరావు ఎన్నికలను నిర్వహించగా, భద్రాచలం డివిజన్ కమిటీని సభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షులుగా బంధు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారిగా డి.కృష్ణమూర్తి, సహాయ కోశాధికారిగా నాళం సత్యనారాయణ, గౌరవ సలహాదారుగా మాది రెడ్డి రామ్మోహన్ రావు ఎన్నికయ్యారు. అలాగే గౌరవాధ్యక్షులుగా సుబ్బయ్య చౌదరి, ఐదుగురిని ఉపాధ్యక్షులుగా, ఐదుగురిని కార్యదర్శులుగా, 24 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు. ఆడిట్ కమిటీ కార్యదర్శిగా శ్రీ సోంపాక రాజబాబు, సహాయకులుగా టీ.శివప్రసాద్, జి.మురళీకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశానికి ముందుగా జిల్లా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లగుళ్ల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని, సంఘ ఉద్యమ పతాకాన్ని అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ పంచాయతీ సర్పంచ్ పూర్ణం కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి కమలా రాజశేఖర్, భద్రాచలం ఎంఈఓ టి.రమణ, మారుతి నర్సింగ్ కళాశాల అధినేత డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు, రిటైర్డ్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ తిప్పన సిద్ధులు, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు శ్రీమతి లలిత, 20వ వార్డు సభ్యురాలు శ్రీమతి ఇరప అనసూయ తదితరులను శాలువలతో ఘనంగా సత్కరించారు.

